క్లుప్తంగా

15 నుంచి వేసవి క్రీడా శిబిరాలు

మదనపల్లె సిటీ : జిల్లాలో ఈనెల 15 నుంచి వేసవి క్రీడా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీఓ గౌస్‌బాషా ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరాలు జూన్ 14 వరకు జరుగుతాయన్నారు. త్వరలో క్రీడా శిబిరాల స్థలాలను ప్రకటిస్తామన్నారు. వేసవి శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

25 మంది ఓటర్లకు అవకాశం



వీఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షిస్తున్న ఎంపీడీఓ

పెద్దమండ్యం : పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలు లేని 25 మందికి ప్రభుత్వం ఇంటి దగ్గరే తమ ఓటు హక్కును వినియోగించుకొనే అవకాశం కల్పించినట్లు ఎంపీడీఓ వెమకటరమణయ్య తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వీఆర్‌వోలు, పంచాయతీ కార్యదర్శులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిబంధనల మేరకు ఇంటి దగ్గరకే వెళ్లి ఓటు హక్కు వినియోగించుకొనే విధానం గురించి వివరించారు. 16 పోలింగ్ కేంద్రాలలో 25 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈసీ నిబంధనల మేరకు అధికారులు సమన్వయం చేసుకొని ఇంటి దగ్గరే వృద్ధులు, వికలాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకొనేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ చెన్నకేశవ, ఏఎస్‌ఐ మధుసూధనాచారి, వీఆర్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల జీవితాల్లో వెలుగు



ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని కోరుతున్న ఎంపీపీ అనసూయమ్మ

తంబళ్లపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, మళ్లీ సీఎంగా గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉందని ఎంపీపీ అనసూయమ్మ అన్నారు. గురువారం మండలంలోని అన్నగారిపల్లె, గంగిరెడ్డిపల్లె పంచాయితీలలో సర్పంచులు బాబురెడ్డి, లలిత, ఎంపీటీసీ సభ్యురాలు కళావతి, రైతు నాయకులు జయసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగింది. కరపత్రాలు పంచుతూ సంక్షేమ పథకాలు, పల్లెల్లోజరిగిన అభివృద్ధి వివరిస్తూ రాజంపే ఎంపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిలకు ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ భార్గవరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, మల్లయ్యకొండ చైర్మన్ మల్‌రెడ్డి, నాయకులు రమేష్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, రవినాయక్, తులసీనాయక్, రామూర్తి, కోటిరెడ్డి, షాదిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రుల్లో నిబంధనలు పాటించాలి

– జిల్లా అడిషనల్ డీఎంహెచ్‌ఓ శైలజ



జిల్లా ఆసుపత్రిలోని టీబీ విభాగాన్ని తనిఖీ చేస్తున్న డిఎంహెచ్ ఓ డాక్టర్ శైలజ

మదనపల్లె : ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాలు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని జిల్లా అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శైలజ అన్నారు. గురువారం పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులలో ఆమె తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో వివిధ విభాగాలతో పాటు క్షయ, లెప్రసీ, హెచ్ఐవి, బ్లడ్ బ్యాంక్ లలో తనిఖీలు చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.... కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి ఆదేశాల తో పట్టణం లోని పలు ప్రైవేట్ ఆసుపత్రి లను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఆస్పత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ లు ,రిజిస్టర్ లను తనిఖీ చేసి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేసినట్లు చెప్పారు. అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలా జాగ్రత్తలు తీసుకొంటారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నామన్నారు. హాస్పిటల్ లో పని చేస్తున్న సిబ్బంది ఫైర్ ఆక్సిడెంట్ పై అవగాహన కలిగి ఉండాలని , బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్‌లో ప్రామాణికాలు పాటించాలన్నారు. అనంతరం ప్రభుత్వ జిల్లాఆసుపత్రి లోని టిబి , హెచ్.ఐ.వి , లెప్రసి , బ్లడ్ బ్యాంక్ విభాగాలలో రిజిస్టర్ లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ ఎస్.ప్రభాకర్, డి.పి.ఎమ్.ఓ లు వేణు గోపాల్ , టిబి విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

బి.కొత్తకోట: ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని, నిర్భయంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ గురువారం పోలీసు బలగాలు మండలంలోని తుమ్మనంగుట్ట, గుమ్మసముద్రం, ఒబిరెడ్డిగారిపల్లె, ఒడిగలవారిపల్లెల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించాయి.

పెన్షన్ కోసం వృద్ధుల అవస్థలు



పెన్షన్‌ల కోసం సీటీఎం ఇండియన్ బ్యాంక్ ఎదుట గుమికూడిన వృద్ధులు



వృద్ధులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ ఆనందపార్థసారథి

- బ్యాంకుల ఎదుట మండే ఎండలో క్యూ
- మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన వైఎస్సార్ సీపీ నాయకులు

మదనపల్లె : వానొచ్చినా..వరదొచ్చినా..ఎలాంటి విపత్కర పరిస్థితి ఎదురైనా ఠంచన్‌గా ఒకటోతేదీన అత్యధిక శాతం మంది పెన్షన్ పొందే పరిస్థితి రెండునెలల క్రితం ముందువరకు ఉండేది. టీడీపీ అధినేత చంద్రబాబు అండ్ కో కుటిలరాజకీయాలు, కోర్టులో కేసు కారణంగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా ఉన్న వలంటీర్ వ్యవస్థను పెన్షన్ పంపిణీకి దూరం చేయడంతో ప్రభావం పింఛన్లపై..తద్వారా పండుటాకులపై పడింది. రాష్ట్రంలో పెన్షన్ తీసుకునే వృద్ధులకు, చంద్రబాబు పుణ్యమాని, రెండోనెలలోనూ కష్టాలు మారలేదు. ఖాతాల్లో పడిన పెన్షన్ డబ్బుల కోసం ఒక పక్క ఎండకు ఎండుతూ, ఎక్కువ సమయం నిల్చోలేక, కూర్చోవడానికి వెళ్తే ఆలస్యం అవుతుందేమో అని ఎండలో బ్యాంకుల ఎదుట నిలబడి వృద్ధులు మలమల మాడిపోయారు. మండలంలోని సీటీఎం ఇండియన్ బ్యాంక్ వద్ద పెన్షన్ డబ్బుల కోసం వృద్ధులు అవస్థలు పడాల్సి వచ్చింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ...వలంటీర్‌లు పెన్షన్లు ఇచ్చేటప్పుడు బాగుండేదని, బ్యాంకు వద్ద డబ్బుల కోసం ఎండకు చస్తున్నామని, ఒకవేళ తాము చచ్చిపోతే ఏంటి పరిస్థితి అని ప్రశ్నించారు. ఉదయం నుంచి పడిగాపులు కాస్తున్నా, పెన్షన్ తీసుకునేటప్పటికీ సాయంత్రం అయిందని దుబ్బిగానిపల్లెకు చెందిన మునస్వామి, మునెప్ప వాపోయారు. బ్యాంకులో డబ్బుల కోసం విత్‌డ్రా పత్రాలు రాయడం తెలీక, ఇబ్బందులు పడ్డామని తెలిపారు. ఇండియన్ బ్యాంక్ ఎదుట వృద్ధులు పెన్షన్ డబ్బుల కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న సీటీఎం సర్పంచ్ ఆనంద పార్థసారథి... ఎండల నుంచి ఉపశమనం కోసం చల్లటి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పెన్షన్ కష్టాలు ఇక ఎంతో కాలం ఉండవని, జూన్‌లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, మళ్లీ ఎప్పటిలాగానే ఇంటివద్దే పెన్షన్‌లు అందిస్తామని వారికి ధైర్యం చెప్పారు.

పెద్దిరెడ్డి కుటుంబంతోనే ఉంటా

– సింగిల్‌విండో చైర్మన్ అమరనాథ్

బి.కొత్తకోట : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంతోనే ఉంటానని, బీజేపీలోకి వెళ్లడం లేదని బి.కొత్తకోట సింగిల్‌విండో చైర్మన్ టి.అమరనాథ్ స్పష్టం చేశారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ నేత చల్లపల్లె నరసింహారెడ్డితో తనకున్న సాన్నిహిత్యంతో మంగళవారం రాత్రి మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డి తన ఇంటికి వచ్చారని చెప్పారు. తనను బీజేపీలో చేరాల్సిందిగా కోరారని, అందుకు తాను తిరస్కరించానని చెప్పారు. అయితే తనను వ్యతిరేకించే వాళ్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తాను పెద్దిరెడ్డి కుటుంబాన్ని వదలనని చెప్పారు. వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతున్నట్లు స్పష్టం చేశారు.

అభివృద్ధిని చూసి ఓట్లేయ్యండి

పెద్దిరెడ్డి కవితమ్మ ప్రచారం



జంగాలపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న కవితమ్మ

బి.కొత్తకోట : తంబళ్లపల్లె నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డికి ఓట్లు వేయాలని ఆయన సతీమణీ కవితమ్మ ప్రజలను కోరారు. గురువారం ఆమె బి.కొత్తకోట మండలం శీలంవారిపల్లె పంచాయతీలోని గుంతావారిపల్లె, గుడిపల్లె, తోకలపల్లె, జంగాలపల్లె, మద్దూరివారిపల్లె, కొనాపురం, శీలంవారిపల్లె, కోటిరెడ్డిగారిపల్లె, చిటికివారిపల్లె, వేపమాకులపల్లె, కోటావూరు పంచాయతీలోని ఈడిగపల్లె, రామాపురం , కాండ్లమడుగు క్రాస్, రెడ్డివారిపల్లె, బూదలవారిపల్లెల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజల వద్దకు వెళ్లి కరపత్రాలను అందించి వారితో మమేకమై ఓట్లను అభ్యర్థించారు. నియోజకవర్గంలో 2019కి ముందు అభివృద్ధి ఎలా ఉంది, గత ఎమ్మెల్యేలు చేసిన అభివృద్ధి, ప్రస్తుత ఎమ్మెల్యే హయాంలో జరిగిన అభివృద్ధిపై బేరిజు వేసుకోవాలని కోరారు. మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేసి ప్రజలకు అందించారన్నారు. ఈఐదేళ్లలో ప్రజలకు అభివృద్ధి ఫలాలు చేరాయని, ఈ అభివృద్ధి కొనసాగించడం కోసం ద్వారకనాథరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు కార్యక్రమాల్లో సర్పంచులు భీమిగాని నాగిరెడ్డి జయరామిరెడ్డి, సాంబశివ, రుక్మిణి, ఉమామహేశ్వరీ, ప్రమీల, పుష్పలత, రవికుమార్‌రెడ్డి, గిరిజ, ఏపీటీడీసీ డైరెక్టర్ మిట్టపల్లె భాస్కర్‌రెడ్డి, పద్మశాల కార్పొరేషన్, ఇరిగేషన్ డైరెక్టర్లు సురేంద్రనాథ్, రవిచంద్రారెడ్డి, పవర్ వాటర్‌టెక్ ఎండీ బి.పద్మనాథభరెడ్డి, ఎంపీటీసీలు విమలమ్మ, రమాదేవి, రామసుబ్బారెడ్డి, ఈశ్వరమ్మ, మాజీ సర్పంచు సుదర్శనరెడ్డి, రాజారెడ్డి, సోమిరెడ్డి, జగదీశ్వరరెడ్డి, విజయకుమార్‌రెడ్డి, చెన్నకేశవ పాల్గొన్నారు.

టీడీపీ మేనిఫెస్టో చూసి మోసపోకండి



పెద్దతిప్పసముద్రం మండలంలో పులికల్లులో ఎన్నిలకల ప్రచార దృశ్యం

పెద్దతిప్పసముద్రం : అమలుకు సాధ్యంకాని హామీలతో తీసుకొచ్చిన టీడీపీ మేనిఫెస్టోను చూసి ఎవరూ మోసపోరాదని మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు ప్రజలకు హితబోధ చేశారు. గురువారం వైఎస్సార్‌సీపీ నాయకులు మండలంలోని పులికల్లు పంచాయతిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాజంపేట ఎంపీ, తంబళ్ళపల్లి ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ సీఎం జగనన్న పేదల అభ్యున్నతే లక్ష్యంగా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నారని, మళ్లీ ఇలాంటి సువర్ణ పాలన వచ్చేందుకు ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. టీడీపీ నాయకులు గతంలో కూడా ఓటు బ్యాంకు కోసం ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాకా హామీలను తుంగలో తొక్కారన్నారు. రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచిన ఘనత చంద్రబాబుకే దక్కిందని ఆరోపించారు. మళ్ళీ కూటమి పేరుతో టీడీపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి ప్రజలంతా మీ విలువైన ఓటును ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని కోరారు. ప్రచారంలో మహమూద్, శివన్న, గణపతిరెడ్డి, కొండా సిద్దార్థ, డ్రిప్ రమణ, సుబ్బరాం, పప్పు రాజారెడ్డి, శోభా, శంకర్, అనిత, భాస్కర్‌రెడ్డి, సందీప్, పూల గిరీష్, ఉత్తన్న, రమణారెడ్డి, రాజన్న,రాజశేఖర్, నారాయణరెడ్డి, ఖాదర్‌వలి, కుంచే శ్రీనివాస్, మధు, హరిబాబు, చెట్ల వెంకటరెడ్డి, కార్యం చంద్ర, భాస్కర్‌నాయుడు, సుబ్బిరెడ్డి, కోట్లొని వెంకటరెడ్డి, సాదిక్, కేఎస్ శ్రీనివాస్, రవికుమార్, మహబూబ్‌బాషా, చక్రవర్తి, భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి



మదనపల్లె : అంకిశెట్టిపల్లెలో ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్



రామసముద్రం : చెంబకూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న నిస్సార్ అహమ్మద్ భార్య తస్మిమ్

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్

మదనపల్లె : రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా జగనన్న పాలనలో అభివృద్ధి జరిగిందని, సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందాయని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ అన్నారు. మండలంలోని అంకిశెట్టిపల్లె, బొమ్మనచెరువు పంచాయతీ టేకులపాళెంలో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్‌కు ఘన స్వాగతం పలికి ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లిన నిసార్‌అహ్మద్, జగనన్న ఐదేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అందిన సంక్షేమం, జరిగిన అభివృద్ధి కలకాలం కొనసాగాలంటే... రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థినైన తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అంకిశెట్టిపల్లె సర్పంచ్ శరత్‌రెడ్డి, బొమ్మనచెరువు సర్పంచ్ దండుకరుణాకర్‌రెడ్డిలు, నిసార్‌అహ్మద్‌కు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ డిష్ రమణ, మయూరి రఘునాథరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నను ఆదరించండి

రామసముద్రం : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించాలని మదనపల్లె వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ ప్రజలను కోరారు. గురువారం రాత్రి మండలంలోని ఆర్.నడింపల్లి పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్.కమతంపల్లి , జంగాలపల్లిలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డిలను గెలిపించాలని అభ్యర్థించారు.

భర్త గెలుపు కోసం భార్య ఎన్నికల ప్రచారం

రామసముద్రం : తన భర్తను గెలిపించాలని మదనపల్లె వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ భార్య తస్మిమ్, కుమారుడు హమీద్ ప్రజలను కోరారు. గురువారం చెంబకూరు పంచాయతీ కేంద్రంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మేధావుల సంఘం కార్యదర్శి సదుం రవీంద్ర, జెడ్పిటిసి రామచంద్రారెడ్డిల ఆధ్వర్యంలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడప గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజ, సిబికె సచివాలయం కన్వీనర్ శ్రీనివాసులు, కో ఆప్షన్ సభ్యులు షంషీర్, హైదర్‌వలి, విజయరాజు, ఆర్‌బికె కృష్ణమూర్తి, జింకల శ్రీనివాసులు, రాజన్న, ఈశ్వర్‌రెడ్డి, అబ్బురాజు, రామకృష్ణ, తపాలమస్తాన్, అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా

- నియోజవర్గాన్ని అభివృద్ధి చేశా.. మరో సారి గెలిపించండి
- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



కురబలకోటలో ప్రజలకు అభివాదం చేస్తున్న పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

కురబలకోట : ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా..సమస్యలను కూడా వెంటనే పరిష్కరిస్తా..తంబళ్లపల్లె నియోజక వర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశా.. మరోసారి గెలిపించాలని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఓటర్లను కోరారు. గురువారం ఆయన మండల కేంద్రం కురబలకోటలో జెడ్పీటీసీ బైసాని జ్యోతి, బైసాని చంద్రశేఖర్ రెడ్డి, జంగావారిపల్లె అరుణమ్మ, సర్పంచ్ సుక్కా సుజాత, ఎంపీటీసీ నరసమ్మ, టి. ఆదినారాయణ, ఉప సర్పంచ్ బి.రజనీ, యాసాన్, ముస్తక్,రహీం, స్టేషన్ బాబి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ కురబలకోట చింత పండు వ్యాపారానికి ప్రసిద్ధి అన్నారు. ఎక్కువ మంది చింత పండుపై ఆధారపడ్డారన్నారు. వీరి కోసం కొత్తగా చెన్నామర్రి వద్ద రూ.4 కోట్లతో చింతపండు ప్రాసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పడం జరిగిందన్నారు. చంద్రబాబు మాయ మాటలు నమ్మవద్దన్నారు. టీడీపీ మేనిఫెస్టో బూటకమన్నారు. పేదల బతుకులు మార్చిన సంక్షేమ సారధి సీఎం జగన్‌ను మరో సారి ఆశీర్వదించాలన్నారు. నులక మనోహర్‌రెడ్డి, పోరెడ్డి విశ్వారెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి, ఆర్బీ ఈశ్వర్‌రెడ్డి, బషీర్, జంగావారిపల్లె విశ్వనాధరెడ్డి, వీరంరెడ్డిగారి భార్గవ్‌రెడ్డి, బి.రాజశేఖర్, టి. మమత, ఎం.ఫిరోజ్‌ఖాన్, ఎం. అంజాద్‌ఖాన్, రెడ్డికుమారి,జిల్లా నాయకులు ముత్ర దాము, ఎంపీటీసీ ఆనందరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ప్రణయ్‌రెడ్డి, హసన్‌వల్లీ, పద్మ, తులసీ, ఈశ్వరమ్మ, ఇందు, అహ్మద్, అర్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీలు నమ్మితే మోసపోయినట్టే

బి.కొత్తకోట : ఎన్నికలప్పుడే టీడీపీకి ప్రజలు గుర్తొస్తారు, వారిచ్చే అమలు చేయలేని హామీలను నమ్మితే మోసపోయినట్టేనని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాధరెడ్డి అన్నారు. గురువారం ఆయన బి.కొత్తకోట పట్టణంలోని బీసీకాలనీ, పోకనాటివీధి, కోటవీధి, పంజూరమ్మగురివీధి, బైపాస్‌రోడ్డు, జయశ్రీకాలనీ, కరెంట్‌కాలనీ, నరగపంచాయతీ వీధి, తాకాటంవారిపల్లెరోడ్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజల వద్దకు వెళ్లి ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తనకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. తమ ఎన్నికల గుర్తు ఫ్యాన్‌కు ఓట్లు వేయాలని కోరారు. ఎన్నికల్లో మోసపూరిత మేనిఫెస్టోలు ప్రకటించే చంద్రబాబు మాటలకు విశ్వసనీయత లేదన్నారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాగొండ ఖలీల్, మాజీ జెడ్పీటీసీ కంచి రెడ్డెప్పరెడ్డి, ఇసరయ్యగారి నాగరాజు, చికెన్ మహబూబ్‌బాషా, మాలిక్, షేక్ జాబీర్, బలరాంరెడ్డి, అయూబ్, కంచి కళ్యాణ్ పాల్గొన్నారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **P.DWARAKANATHA REDDY** S/o.Late **P.LAKSHMANA REDDY @P.LAKSHMU REDDY, D.No. 1-97,Yerrathivaripalli (village),Sadum-517123**

Name of political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
(Independent candidates should write "Independent" here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY-2024**

*Name of Constituency: **162-THAMBALLAPALLE ASSEMBLY CONSTITUENCY**

I, **P.DWARAKANATHA REDDY** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts No and brief description of offence(s)
1.	Addl Judicial Magistrate of Court, Punganur	**C.C.No. 290/ 2018**	**Pending**	**SECTION 147,148,153A,354 AND 353** First Class **149 IPC on 14.08.2018,11 am at** Suraiahgaripalle, H/O.Somala mandal.The Accused an formed them selves were into unlawful assembly with a common object and armed with deadly weapons like stones & sticks and beat K.Sreenivasulu Naidu with stones and Prasad caught hold of tuft of madhulatha and attacked munichandraiah and others and pushed police personal with out carring their words hence the offence.
2.	Senior Civil judge piler	**SC NO. 324/2017**	**Pending**	**147,148,324,427,506 and 307149 IPC. On 27.08.2013 at about 6 PM at** near Vinayaka Public School, Sodam village and Mandal.The accused were criminally assaulted on the complainant and his followers with rods, sticks and stones etc.,and caused bleeding injury on his left hand with intent to kill him and car also damaged glass of complainant's due to **Political rivalry**

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s)& punishment imposed	Maximum Punishment Imposed
	NIL	**NIL**	**NIL**

P.DWARAKANATHA REDDY S/o. **P.Lakshmu Reddy**
D.No. 1-97,Yarrathivaripalle, Sodum - 517123, ✆ 94910 30131